No. of Printed Pages : **7**

# 1302 (NP)

*Register Number* | | | | | | | |

# Language — Part I — TELUGU — Paper I

Time Allowed : 2.30 Hours ] [ Maximum Marks : 90

**సూచనలు** : (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి నీలం లేదా నలుపు రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్రపటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**గమనిక** : జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

**I.** క్రిందివానికి **సరైన** సమాధానాలు రాయండి. **6x1=6**

**1.** 'వీచికలు' అనగా :

(అ) వలలు (ఆ) చుక్కలు

(ఇ) అలలు (ఈ) ఇలలు

**2.** శిశుపాలుని మాటలకు మొదట కోపగించినవాడు :

(అ) దుర్యోధనుడు (ఆ) శ్రీకృష్ణుడు

(ఇ) కంసుడు (ఈ) భీముడు

**3.** బోధిసత్త్వుని జన్మ యేది ?

(అ) మైత్రీనాథుడు (ఆ) ఇంద్రుడు

(ఇ) మైత్రీబలుడు (ఈ) మైత్రేయుడు

[ Turn over

4. శ్రీకృష్ణుడు శిశుపాలుని సంహరించిన ఆయుధము :

(అ) శూలము (ఆ) బాణము

(ఇ) కత్తి (ఈ) చక్రము

5. సర్పమును మెడలో ధరించిన దైవము :

(అ) శుక్రుడు (ఆ) యముడు

(ఇ) ఇంద్రుడు (ఈ) శివుడు

6. శ్రీకృష్ణదేవరాయలు హంపిలో నిర్మించిన దేవాలయము :

(అ) రామాలయము (ఆ) శ్రీవిరూపాక్షస్వామి ఆలయం

(ఇ) నృసింహస్వామి ఆలయము (ఈ) శక్త్యాలయము

II. క్రిందివానికి **సరైన** సమాధానాలు రాయండి. 8x1=8

7. ముట్నూరి కృష్ణారావుగారు జన్మించిన సంవత్సరము :

(అ) 1865 (ఆ) 1880

(ఇ) 1879 (ఈ) 1875

8. శాల్మిలీ వృక్షము అనగా :

(అ) అరటి చెట్టు (ఆ) ఈత చెట్టు

(ఇ) బూరుగు చెట్టు (ఈ) మామిడి చెట్టు

9. శబరులు అనగా :

(అ) దేవతలు (ఆ) రాజులు

(ఇ) బోయలు (ఈ) బ్రాహ్మణులు

**10.** ఉజ్జయినీ ప్రభువు :

(అ) యౌగంధరాయణుడు (ఆ) హంసకుడు

(ఇ) మహాసేన మహారాజు (ఈ) భరత రోహకుడు

**11.** గజము అనగా :

(అ) పులి (ఆ) ఒంటె

(ఇ) సింహము (ఈ) ఏనుగు

**12.** రాజమాత చేత ''పుత్రకా'' ! అనిపించుకొనిన ఘనడు ఎవరు ?

(అ) భరత రోహకుడు (ఆ) వసంతకుడు

(ఇ) యౌగంధరాయణుడు (ఈ) హంసకుడు

**13.** రామదాసు ప్రజల నుండి వసూలు చేసిన శిస్తు పైకమును ఎవరి సేవకై వినియోగించెను ?

(అ) ఇంద్రుని సేవకు (ఆ) తల్లి సేవకు

(ఇ) శ్రీరాముని సేవకు (ఈ) శివుని సేవకు

**14.** బెంగళూరులో స్థానం నరసింహారావుగారు ఒకే నెలలో ''కృష్ణతులాభారం'' నాటకమును ఎన్ని సార్లు ప్రదర్శించారు ?

(అ) 25 సార్లు (ఆ) 07 సార్లు

(ఇ) 27 సార్లు (ఈ) 30 సార్లు

**III.** (a) క్రింది ప్రశ్నలలో **మూడింటికి** లఘు సమాధానములు రాయండి. **3x2=6**

**15.** పాలసముద్రము ఎవరెవరికి ఎట్లు స్థానమైనది ?

**16.** రాజు ఎట్టి మంత్రివర్గమును ఎన్నుకొనవలెను ?

**17.** చిలుక తల్లి సౌందర్యమును కవి ఎట్లు వర్ణించెను ?

**18.** మంత్రులు రాజుతో ఏమని పల్కిరి ?

(b) క్రింది ప్రశ్నలలో **రెండింటికి** లఘు సమాధానాలు రాయండి. **2x2=4**

**19.** నీటి కాలుష్యం గూర్చి క్లుప్తముగా వివరించుము.

**20.** హారితుడు చిలుకను ఎట్లు కాపాడెనో వ్రాయుము ?

**21.** సంస్కృతియనగానేమి వివరింపుము ?

**IV.** క్రిందివాటిలో **ఏడింటికి** తగిన విధంగా సమాధానాలు రాయండి. **7x2=14**

**22.** కింది విభక్తులకు ప్రత్యయాలను రాయండి :

(అ) సప్తమీ విభక్తి (ఆ) ప్రథమా విభక్తి

**23.** కింది ఖాళీలను పూరించండి :

(అ) హాస్యానికైనా __________ ఆడరాదు.

(ఆ) ఎత్తుకు __________

**24.** స్వాభావికమైన పద్ధతిలో వ్రాయుము :

(అ) పచ్చని చిలుక చెట్టుపై నుండి పాడెను.

(ఆ) సూర్యుడు ఉత్తరమున ఉదయించును.

25. వ్యతిరేకార్థము వచ్చునట్లు రాయండి :

(అ) కాకర తీయగా నుండును.

(ఆ) రాముడు రావణాసురుని చంపలేదు.

26. కిందివాటికి సమాస కార్యాలను రాయండి :

(అ) భూపతి యాజ్ఞ (ఆ) కపట వటుడు

27. కింది వాటిని విడదీసి సంధి పేర్లను రాయండి :

(అ) లవణాబ్ధి (ఆ) చంద్రోదయము

28. అక్షర దోషములను సవరించి రాయండి.

జాబలి ముని ఆశమం చుటు చకని పూల చెటు, పండ చెటు ఉనాయి.

29. ఆంగ్లపదాలను తెలుగు భాషలోకి మార్చి రాయండి.

(అ) Blood (ఆ) knowledge

30. కింది వాటికి కాలములు రాయండి :

(అ) రాముడు పాఠశాలకు వచ్చుచున్నాడు.

(ఆ) లావణ్య కలకత్తా వెళ్ళెను.

V. (a) క్రిందివానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 2x4=8

31. ''హృదయం భిన్న సంస్కృతుల కూడలి'' వివరింపుము.

32. కోకిలమ్మ పెళ్ళి ఎవరితో ఎట్లు జరిగినది ?

33. కృష్ణుడు హంసుని యమునలో అణగద్రొక్కిన విధమెట్టిది ?

(b) క్రిందివానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. 2x4=8

34. ఒంటె సింహము వద్ద మంత్రిగా చేరిన విధమును వివరింపుము.

35. గాలి కాలుష్యం గూర్చి వ్రాయుము.

36. రామదాసు కారాగారబద్ధుడగుటకు కారణము, విముక్తుడైన విధమెట్టిది ?

**VI.** కిందివాటిలో **మూడింటికి** సమాధానాలు రాయండి. **3x4=12**

**37.** కిందివాటిలో **ఒకదానికి** సమాధానము రాయండి.

(అ) 'ఉత్పలమాల' పద్యలక్షణాలను రాయండి.

**లేదా**

(ఆ) 'అతిశయోక్తి అలంకారము' ను ఉదాహరణతో వివరించండి.

**38.** ఆంధ్రీకరించుము.

(అ) Health is wealth

(ఆ) Knowledge is power

(ఇ) All that glitters is not gold

(ఈ) Man proposes God disposes

**39.** కింది పద్యమునకు భావమును రాయండి.

తాన లవణాబ్ధి యనినను
దాన మధుర జలధి యనినఁ దాన యమృత పా
థోనిధి యనినను సకలా
నూన గుణస్తుతికి నాత్మ యొకఁడ యుదధికిన్.

**40.** కిందివానిలో **ఒకదానిని** గూర్చి **పది** పంక్తులలో నిజ జీవితానికి సంబంధించిన విధంగా రాయండి.

హాస్యానికైనా అబద్ధం ఆడరాదు.

**లేదా**

విద్యార్థుల క్రమశిక్షణ గురించి రాయండి.

**VII.** (a) క్రిందివానిలో **రెండింటికి** వ్యాసరూప సమాధానాన్ని రాయండి. **2x6=12**

**41.** ''హంసుని గర్వభంగము'' పాఠ్యభాగ సారాంశము రాయండి.

**లేదా**

''మైత్రీబల జాతకము'' పాఠ్యభాగ సారాంశము రాయండి.

**42.** ''వైశంపాయనుని వృత్తాంతము'' పాఠ్యభాగ సారాంశము రాయండి.

**లేదా**

''స్థానం వారి ప్రతిభ'' పాఠ్యభాగ సారాంశము రాయండి.

(b) క్రింది పద్యాలను పూరించండి. **4+2=6**

**43.** (అ) ఎక్కుడు వేడ్క గ్రోలికొని . . . . . . . . . . . . . . . . . దటంబుల బ్రోవువెట్టగన్

(ఆ) కన్నొకటి నిద్ర బెటుకంట జాగ

. . . . . . . . . . . . . . . . .

యచ్చ భల్లంబుగతి భోగమనుభవించు

. . . . . . . . . . . . . . . . . . . . . . . .

**VIII.** కిందివానిలో **ఒకదానికి** వ్యాసరూప సమాధానాన్ని రాయండి. **1x6=6**

**44.** ''ప్రథమాంకము'' సారాంశాన్ని రాయండి.

**లేదా**

''ద్వితీయాంకము'' సారాంశాన్ని రాయండి.

- o O o -